ప్రీమియం ఎస్‌యూవీలకు డిమాండ్

న్యూఢిల్లీ, జనవరి 26: దేశవ్యాప్తంగా ప్రీమియం స్పోర్ట్స్ యుటిలిటీ వాహనాలకు అత్యధికంగా డిమాండ్ నెలకొన్నది. నూతన ఫీచర్స్, స్టైల్, కంఫర్ట్, పనితీరుకు పెద్దపీట వేస్తున్న కొనుగోలుదారులు విలాసవంతమైన కార్లను కొనుగోలు చేయడానికి ఏ మాత్రం వెనుకంజ వేయడం లేదు. ముఖ్యంగా రూ.30 లక్షల నుంచి రూ.40 లక్షల లోపు ధర కలిగిన కార్లకు ఇటీవల కాలంలో డిమాండ్ నెలకొన్నది. దేశవ్యాప్తంగా అమ్ముడవుతున్న ఎస్‌యూవీల్లో టాప్-5 ప్రీమియం ఎస్‌యూవీలు ఇవే..

ఎంజీ గ్లోస్టర్:

ఇటీవల మార్కెట్లోకి ఎంజీ మోటర్ ప్రత్యేకంగా ప్రీమియం ఎస్‌యూవీ గ్లోస్టర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ కారు ప్రారంభ ధర రూ.31.99 లక్షలు. 20.32 సెంటీమీటర్ల మల్టీ-ఇన్ఫర్మేషన్ సిస్టమ్, ప్రీమియం లెదర్ సీట్లు, 30 భద్రత ఫీచర్లు, విధంగా డిజైన్ చేసిన స్కోడా కోడిక్యూ కస్టమర్లను విశేషంగా ఆకట్టుకుంటున్నది. ఈ ఎస్‌యూవీ ప్రారంభ ధర రూ.38.51 లక్షలు. స్టైల్, స్పోర్ట్‌లైన్, భద్రత కోసం తొమ్మిది ఎయిర్‌బ్యాగ్‌లు, ఎలక్ట్రానిక్ స్టేబిలిటీ కంట్రోల్, అన్ని వైపులా కెమెరాలతో ఏర్పాటు చేసింది.

టయోటా ఫార్చ్యూనర్:

సరికొత్తగా ఫార్చ్యూనర్‌ను మార్కెట్‌కు పరిచయం చేసింది టయోటా. రూ.33.43 లక్షల ప్రారంభ ధరతో ఈ మాడల్ లభించనున్నది. యాంటీలాక్ బ్రేకింగ్ సిస్టమ్, భద్రత ఫీచర్లు, ఇంటీరియర్‌లో పలు మార్పులు చేసింది.

స్కోడా కోడిక్యూ

ఏడుగురు కూర్చోవడానికి వీలుండే

టైగున్:

ఎస్‌యూవీ విభాగాన్ని మరింత బలోపేతం చేసుకునే ఉద్దేశంలో భాగంగా ఫోక్స్‌వ్యాగన్ సరికొత్త టైగున్‌ను మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. ఈ కారు ప్రారంభ ధర రూ.35.16 లక్షలు.

ఫ్లిప్‌కార్ట్ దూకుడు

ఈ-కామర్స్‌లో 48 శాతం మార్కెట్ వాటాతో అగ్రస్థానం

అలయెన్స్ బెర్న్‌స్టెయిన్ నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 26: ఈ-కామర్స్ సేవల సంస్థ అమెజాన్ ఆధిపత్యానికి ఫ్లిప్‌కార్ట్ గండికొట్టింది. గత కొన్నేండ్లుగా దేశీయ ఈ-కామర్స్ రంగంలో రారాజుగా వెలుగొందుతున్న అమెజాన్‌పై వాల్‌మార్ట్ గ్రూపునకు చెందిన ఫ్లిప్‌కార్ట్ పైచేయి సాధించింది. 48 శాతం మార్కెట్ వాటాతో దూసుకుపోతున్నదని ఒక సర్వే వెల్లడించింది. ఫ్లిప్‌కార్ట్ ప్రవేశపెడుతున్న పలు ఆఫర్లే ఇందుకు కారణమని అలయెన్స్ బెర్న్‌స్టెయిన్ తన తాజా నివేదికలో వెల్లడించింది. మరోవైపు, సాఫ్ట్‌బ్యాంక్ వెనుకుండి నడిపిస్తున్న మీషో..అత్యధిక వేగంగా వృద్ధి చెందుతున్న ఈ-కామర్స్ సంస్థగా రికార్డు నెలకొల్పినట్లు తెలిపింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఫ్లిప్‌కార్ట్ వినియోగదారులు 21 శాతం చొప్పున పెరగగా, అలాగే మీషో కస్టమర్లు కూడా 32 శాతం అధికమయ్యారు. కానీ, ఇదే సమయంలో అమెజాన్ 13 శాతం మంది కస్టమర్లను కోల్పోయింది.

అమెజాన్‌కు ఆఫర్లు దెబ్బ

కస్టమర్లను ఆకట్టుకోవాలనే ఉద్దేశంతో అమెజాన్ ప్రకటించిన ఆఫర్లు బెడిసికొడుతున్నాయి. తన పోటీ సంస్థ ఫ్లిప్‌కార్ట్ ఆఫర్ల కంటే అమెజాన్ ఆఫర్లు అంతగా ఆకట్టుకుంటలేవని, ముఖ్యంగా మొబైళ్లు, దుస్తులపై ఆఫర్లు అంతంత మాత్రంగానే ఉండటంతో కొనుగోలుదారులు ఫ్లిప్‌కార్ట్‌కు జైకొడుతున్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 48 శాతం మార్కెట్ వాటాతో ఫ్లిప్‌కార్ట్ తన తొలి స్థానాన్ని పదిలం చేసుకున్నట్లు తెలిపింది. ఇండస్ట్రీ వృద్ధి కంటే ఫ్లిప్‌కార్ట్ అధికంగా వృద్ధిని సాధించడం విశేషం. ముఖ్యంగా మొబైళ్లు, దుస్తుల బుకింగ్‌లో సంస్థ దూసుకుపోతున్నదని తెలిపింది. మొత్తం బుకింగ్‌లో మొబైళ్ల వాటా 50 శాతం ఉండగా, దుస్తుల వాటా 30 శాతంగా ఉన్నదని పేర్కొంది. కానీ, ఫ్లిప్‌కార్ట్ మాత్రం అంచనా ఎక్కువగా ఉన్నది. ఆన్‌లైన్లో అమ్ముడవుతున్న స్మార్ట్‌ఫోన్లలో సంస్థ వాటా 60 శాతంగాను, ఫ్యాషన్ మార్కెట్లో 48 శాతంగా ఉంటుందని అంచనావేస్తున్నది.

ఫ్యాషన్ ఈ-కామర్స్‌లో మింత్రా టాప్

ఫ్యాషన్ ఈ-కామర్స్ సంస్థల్లో ఫ్లిప్‌కార్ట్‌కు చెందిన మింత్రా 50 శాతం మార్కెట్ వాటాతో అగ్రస్థానంలో నిలిచింది. రిలయన్స్‌కు చెందిన ఆజియ 30 శాతం వాటాతో ఆ తర్వాతి స్థానంలో ఉన్నది. గత నెలలో మింత్రా అత్యధికంగా 25 శాతం వృద్ధిని సాధించింది. అలాగే ఈ-గ్రాసరీ సంస్థ బ్లింకిట్ అత్యధిక వృద్ధిని సాధించిన సంస్థగా నెలకొల్పింది.

చిన్న నగరాలపై మీషో దృష్టి

ద్వితీయ శ్రేణి నగరాలతోపాటు చిన్న స్థాయి పట్టణాలపై మీషో ప్రత్యేక దృష్టి సారించడం కలిసొచ్చింది. కంపెనీ వెబ్‌సైట్‌లో బుకింగ్ చేసుకున్న వారికి ఎలాంటి అదనపు చార్జీలు విధించకపోవడం, అలాగే తక్కువ సమయంలో తాము బుకింగ్ చేసుకున్న వస్తువును అందిస్తుండటంతో ఇటీవల కాలంలో మీషోకు కస్టమర్లు పెరుగుతున్నారు. గడిచిన 12 నెలల్లో మీషో ఆర్డర్లలో 43 శాతం వృద్ధి నమోదైంది. ఒక్కసారి బుకింగ్ చేసుకున్న కస్టమర్లు తిరిగి బుకింగ్ చేసుకుంటుండటంతో కంపెనీ ఆదాయం 54 శాతం మేర పెరిగింది. మీషో వెబ్‌సైట్‌లో ఉన్న కస్టమర్లలో 95 శాతం అన్‌బ్రాండెడ్ ఉత్పత్తులు అయినప్పటికీ కొనుగోలుదారులు ఎగబడి కొనుగోళ్లు జరుపుతున్నారు. ప్రస్తుతం మీషోకు ప్రతినెల 1.2 కోట్ల మంది సరాసరి నెలసరి యూజర్లు యాక్టివ్‌గా ఉంటున్నారని నివేదిక తెలిపింది. ఇలాగే ఉంటే త్వరలో మీషో దేశీయ ఈ-కామర్స్ రంగంలో తొలి స్థానంలోకి చేరుకునే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని నివేదిక వెల్లడించింది. నీల్సన్ మీడియా నివేదికలో అమెజాన్ కస్టమర్ల బ్రాండ్‌గా గతంలో ఉండింది.

ఓలా రిపబ్లిక్ డే ఆఫర్

బెంగళూరు, జనవరి 26: ప్రముఖ ఎలక్ట్రిక్ స్కూటర్ల విక్రయ సంస్థ ఓలా ఎలక్ట్రిక్..రిపబ్లిక్ డే ఆఫర్లను తెరపైకి తీసుకొచ్చింది. ఈ ఆఫర్లలో భాగంగా కంపెనీ స్కూటర్లను రూ.25 వేల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నట్లు ప్రకటించింది. ఎస్1 ఎక్స్‌ప్లస్ మాడల్‌పై రూ.20 వేల తగ్గింపు ధర కొనసాగుతున్నదని తెలిపింది. ఈ నెల 31 వరకు ఈ ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉండనున్నాయని, అలాగే వ్యారెంటీని పెంచుకోవడానికి చెల్లించేదానిపై కూడా 50 శాతం రాయితీ ఇస్తున్న సంస్థ..ఎస్1 ప్రో, ఎస్1 ఎయిర్ మాడళ్లపై ఎక్స్చేంజ్ బోనస్ కింద రూ.2 వేలు ఇస్తున్నది. అలాగే ఎంపిక చేసిన క్రెడిట్ కార్డులపై రూ.5 వేల వరకు రాయితీ ఆర్థిక ప్రయోజనాలు, జీరో డౌన్‌పేమెంట్, జీరో ప్రాసెసింగ్ ఫీజు లేకుండా కొనుగోలు చేసే అవకాశాన్ని కల్పించింది. ప్రస్తుతం సంస్థ రూ.1,19,999, రూ.1,47,499లకు రెండు మాడళ్లను విక్రయిస్తున్నది.

హైదరాబాద్‌లో ఈ-బైక్ సర్వీసులు

ఓలా మొబిలిటీ రిపబ్లిక్ డే రోజున హైదరాబాద్‌తో పాటు ఢిల్లీలో ఈ-బైక్ సర్వీసుల్ని ప్రవేశపెట్టింది. ఇప్పటికే బెంగళూరులో ఈ సర్వీసుల్ని నిర్వహిస్తున్న ఓలా తాజాగా వీటిని మరో రెండు నగరాలకు విస్తరించింది. నగరాల్లో ప్రయాణానికి అనువుగా 5 కిలోమీటర్లకు రూ.25, 10 కి.మీకి రూ.50, 15 కి.మీకి రూ.75 కనిష్ఠస్థాయి నుంచి చార్జీలతో ఈ సేవల్ని అందిస్తున్నట్టు కంపెనీ విడుదల చేసిన ప్రకటన తెలిపింది.

రుణాలు జోరు..డిపాజిట్లు డీలా

రెండింటి మధ్య 7 శాతం గ్యాప్ • ఆర్బీఐ రిపోర్ట్



న్యూఢిల్లీ, జనవరి 26: బ్యాంకింగ్ వ్యవస్థలో రుణాలు, డిపాజిట్ల మధ్య అంతరం అంతకంతకూ పెరిగిపోతున్నది. రుణ వితరణకు తగినట్టు డిపాజిట్లు వృద్ధిచెందడం లేదు. జనవరి తొలి పక్షం రోజుల్లో ఈ రెండింటి మధ్య గ్యాప్ 7.09 శాతానికి చేరిపోయింది. 2024 జనవరి 12నాటికి బ్యాంక్‌లు ఇచ్చే రుణాలు 19.93 శాతం పెరగ్గా, డిపాజిట్లు 12.84 శాతమే అధికంగా వచ్చినట్టు రిజర్వ్‌బ్యాంక్ తాజాగా విడుదల చేసిన రిపోర్ట్‌లో వెల్లడించింది. ఇదే 2023 సెప్టెంబర్ చివరి పక్షం రోజుల్లో రుణ వృద్ధి (19.42 శాతం), డిపాజిట్ వృద్ధి (12.94 శాతం) మధ్య గ్యాప్ 6.48 శాతంగా ఉన్నది. డిమాండ్ కారణంగా డిపాజిట్ల వృద్ధిని మించి రుణాలు పెరుగుతున్నాయని ఆర్బీఐ పేర్కొంది. స్వల్పకాలికంగా ఈ రెండింటి వృద్ధి మధ్య అంతరం ఏర్పడినా, దీర్ఘకాలంలో గ్యాప్ తొలగిపోతుందని తమ విశ్లేషణలో వెల్లడైనట్టు ఆర్బీఐ వివరించింది. ఇతర మదుపు సాధనాలైన డిబెంచర్లు, షేర్లు ప్రస్తుతం బ్యాంక్ డిపాజిట్లకంటే అధిక రాబడులు ఇస్తున్నందున, రుణ వృద్ధితో పోలిస్తే డిపాజిట్ల వృద్ధి వెనుకపడిందని మార్కెట్ నిపుణులు చెప్పారు.

టెస్లా కార్ల రీకాల్

న్యూయార్క్, జనవరి 26: కస్టమర్లకు షాకిచ్చింది టెస్లా సంస్థ. సాఫ్ట్‌వేర్ సమస్యలు తలెత్తడంతో వెనకవైపు వున్న కెమెరా డార్క్ మోడ్‌లోకి పోనుండటంతో అమెరికాలో 2 లక్షల వాహనాలను రీకాల్ చేస్తున్నట్లు ప్రకటించింది. రీకాల్ చేసిన వాటిలో 2023 ఏడాదికి సంబంధించి మాడల్స్ వై, ఎస్, ఎక్స్‌లు ఉన్నాయి. పూర్తిస్థాయి సెల్ఫ్-డ్రైవింగ్ కంప్యూటర్ 4.0, సాఫ్ట్‌వేర్ వెర్షన్ 2023.44.30, 2023.44.30.6 లేదా 2023.44.100లో సాంకేతిక సమస్యలు తలెత్తాయని వెల్లడించింది. ఈ సమస్యతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఇప్పటి వరకైతే ఎలాంటి ప్రమాదాలు జరగలేదని, అయినప్పటికీ ఈ కార్లను వెనక్కి పిలిపిస్తున్నట్లు పేర్కొంది.

ఐపీవోకి బీఎల్ఎస్ ఈ-సర్వీసెస్

న్యూఢిల్లీ, జనవరి 26: టెక్నాలజీ సేవల సంస్థ బీఎల్ఎస్ ఈ-సర్వీసెస్ లిమిటెడ్ స్టాక్ మార్కెట్లోకి లిస్ట్ కావడానికి సిద్ధమైంది. షేరు ధరల శ్రేణిని రూ.129-135 మధ్యలో నిర్ణయించింది. ఈ నెల 30న ప్రారంభంకానున్న ఈ వాటాల విక్రయం..ఫిబ్రవరి 1న ముగియనున్నదని తెలిపింది. 2.3 కోట్ల ఈక్విటీ షేర్లను బహిరంగ మార్కెట్లో విక్రయించనున్నది. యాంకర్ ఇన్వెస్టర్ల కోసం ఈ నెల 29న నిర్వహించనున్నది. పెట్టుబడిదారులు కనీసంగా 108 ఈక్విటీ షేర్లకు బిడ్డింగ్ దాఖలు చేయాల్సి ఉంటుందని పేర్కొంది.

ఏషియన్ పెయింట్స్ విస్తరణ

హైదరాబాద్, జనవరి 26: దేశంలో అతిపెద్ద పెయింట్స్ సంస్థల్లో ఒకటైన ఏషియన్ పెయింట్స్..తాజాగా తెలంగాణలో తన తొలి ప్రీమియం బ్యూటిఫుల్ హోమ్ షోరూంను ప్రారంభించింది. 5,200 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ షోరూంను కంపెనీ ఎండీ, సీఈవో అమిత్ సైంజల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కంపెనీకి సంబంధించిన అన్ని రకాల ఉత్పత్తులను ఒకతాటిపైకి తేవాలనే ఉద్దేశంతో ఈ అతిపెద్ద అవుట్‌లెట్‌ను ప్రారంభించినట్టు, ముఖ్యంగా ఫర్నీచర్, లైట్స్, ఫ్యాబ్రిక్, మాడ్యులర్ కిచెన్, డెకరేషన్‌కు సంబంధించిన ఉత్పత్తులను ఇక్కడ పదర్శిస్తున్నట్లు చెప్పారు.

పెచ్చరిల్లుతున్న నిరుద్యోగం

5% పడిపోయిన ఈపీఎఫ్‌వో కొత్త సబ్‌స్క్రైబర్లు

గడిచిన రెండేండ్ల వ్యవధిలో ఇదే కనిష్ఠం

మినిస్ట్రీ ఆఫ్ స్టాటిస్టిక్స్ గణాంకాల్లో వెల్లడి



(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, జనవరి 26 (నమస్తే తెలంగాణ): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వపాలనలో ఉద్యోగ కల్పన మృగ్యమవ్వడంతో నిరుద్యోగిత రేటు పెచ్చరిల్లుతున్నది. ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు అటుంచితే.. లక్షలాది సంఖ్యలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను కూడా భర్తీ చేయడంలో కేంద్రం విఫలమైంది. దీంతో దేశంలో నిరుద్యోగం భారీస్థాయిలో పెరిగిపోయింది. దేశంలో ఉద్యోగ కల్పన లేమిని ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్‌వో) కొత్త సబ్‌స్క్రైబర్లకు(పేరోల్ డాటా) సంబంధించిన గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. నవంబర్‌లో సంఘటిత రంగంలో ఉద్యోగాల కల్పన రెండేండ్ల కనిష్ఠానికి చేరిందని ఈ గణాంకాలను బట్టి తెలుస్తున్నది. అక్టోబర్‌లో ఈపీఎఫ్‌వో పోర్టల్‌లో 7,72,084 మంది కొత్త సబ్‌స్క్రైబర్లు నమోదు కాగా, అది నవంబర్‌లో 5 శాతం మేర పడిపోయి 7,36,015 మంది సబ్‌స్క్రైబర్లకు పరిమితమైంది. సెప్టెంబర్‌తో పోల్చి చూస్తే రెండు నెలల వ్యవధిలోనే కొత్త సబ్‌స్క్రైబర్ల సంఖ్య దాదాపు 1.5 లక్షల మేర పడిపోవడం దేశంలో పెచ్చరిల్లిన నిరుద్యోగానికి నిదర్శనం. ఈ మేరకు మినిస్ట్రీ ఆఫ్ స్టాటిస్టిక్స్ అండ్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ డాటా వెల్లడించింది.

- వరుసగా కొత్త సబ్‌స్క్రైబర్లు తగ్గడం ఇది వరుసగా నాలుగో నెల కావడం విశేషం.
- నవంబర్ నెలలో సబ్‌స్క్రైబర్లైన వారిలో 1.94 లక్షల మంది మహిళలు ఉన్నారు.
- నూతన సభ్యత్వం తీసుకున్నవారిలో 18 ఏండ్ల నుంచి 25 ఏండ్ల లోపు వారు 57.3 శాతంగా ఉండటం విశేషం.
- రాష్ట్రాల వారీగా చూస్తే మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటకలో అత్యధిక మంది ఉన్నారు.

ఈపీఎఫ్‌వో కొత్త సబ్‌స్క్రైబర్లలో తగ్గుదల ఇలా..

నెల	కొత్త సబ్‌స్క్రైబర్లు
జూలై, 2023	10,81,161
ఆగస్టు, 2023	9,53,092
సెప్టెంబర్, 2023	8,91,583
అక్టోబర్, 2023	7,72,084
నవంబర్, 2023	7,36,015

ఆధారం: ఈపీఎఫ్‌వో ఇండియా

టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్‌కు హెచ్125 హెలికాప్టర్ నమూనాను అందచేస్తున్న ఎయిర్‌బస్ సీఈవో గుయిలౌమ్ ఫౌరి

ఎయిర్‌బస్ హెలికాప్టర్ల అసెంబ్లింగ్ ఇక్కడే

- **టాటాలతో ఒప్పందం**

న్యూఢిల్లీ, జనవరి 26: దేశంలో హెలికాప్టర్లను అసెంబ్లింగ్ చేసే కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఫ్రాన్స్‌కు చెందిన ఎయిర్‌బస్ ప్రముఖ వాణిజ్య గ్రూప్ టాటాలతో జతకట్టింది. ఇప్పటికే గుజరాత్‌లో ఎయిర్‌బస్‌కు 'సీ295 మిలటరీ ఎయిర్‌క్రాఫ్ట్' తయారీ సదుపాయాన్ని నెలకొల్పిన ఎయిర్‌బస్ తాజాగా ఏర్పాటు చేయబోయే ఫైనల్ అసెంబ్లింగ్ లైన్ (ఎఫ్ఏఎల్) హెచ్ 125 హెలికాప్టర్లను తయారు చేస్తుంది. దేశంలో పౌర అవసరాలకు, పొరుగుదేశాలకు ఎగుమతి చేయడానికి ఈ సదుపాయాన్ని ఉపయోగిస్తామని ఎయిర్‌బస్ హెలికాప్టర్స్ తెలిపింది. ఎఫ్ఏఎల్‌ను 24 నెలల్లో ఏర్పాటు చేస్తామని, 'మేడ్ ఇన్ ఇండియా' తొలి హెచ్ 125 హెలికాప్టర్ 2026లో వస్తుందని కంపెనీ తెలిపింది. ఎఫ్ఏఎల్ నెలకొల్పబోయే ప్రాంతాన్ని ఎయిర్‌బస్, టాటా గ్రూప్‌లు సంయుక్తంగా ఎంపిక చేస్తాయి. ఒప్పందానికి సంబంధించిన ఆర్థిక వివరాలు వెల్లడికాలేదు. ఈ భాగస్వామ్య ఒప్పందం కింద టాటా గ్రూప్ సబ్సిడరీ టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్..ఎయిర్‌బస్ హెలికాప్టర్స్‌తో కలిసి అసెంబ్లింగ్ సదుపాయాన్ని నెలకొల్పుతుంది. ప్రధాన విడిభాగాలు, ఏవియానిక్స్, మిషన్ సిస్టమ్స్, ఎలక్ట్రికల్ హార్నెసెస్, హైడ్రాలిక్ సర్క్యూట్స్, ఫ్లైట్ కంట్రోల్స్, డైనమిక్ కాంపోనెంట్స్, ప్యూయల్ సిస్టమ్, ఇంజిన్‌ను ఎఫ్ఏఎల్‌లో ఇంటిగ్రేట్ చేస్తారని ఎయిర్‌బస్ హెలికాప్టర్స్ వివరించింది. దేశంలో టూరిజం రంగం వృద్ధికి హెచ్125 దోహదపడుతుందని పేర్కొంది.

వేదాంతకు ఖర్చుల సెగ

న్యూఢిల్లీ, జనవరి 26: మైనింగ్ దిగ్గజం వేదాంత లిమిటెడ్ లాభాలకు ఖర్చుల సెగ గట్టిగానే తాకింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను కంపెనీ నికర లాభం ఏడాది ప్రాతిపదికన 18.3 శాతం తగ్గి రూ.2,013 కోట్లకు పడిపోయింది. 2022-23 ఏడాది ఇదే త్రైమాసికంలో సంస్థ రూ.2,464 కోట్ల లాభాన్ని గడించింది. కంపెనీ కన్సాలిడేటెడ్ ఆదాయం రూ.36,320 కోట్లకు చేరుకున్నది. ప్రస్తుతం సంస్థకు రూ.75,227 కోట్ల రుణాలు ఉన్నాయి.

ఐజీఎల్ ఆకర్షణీయం

న్యూఢిల్లీ, జనవరి 26: దేశంలో అతిపెద్ద సీఎన్‌జీ రిటైలర్ ఇంద్రప్రస్థ గ్యాస్ లిమిటెడ్ అంచనాలకుమించి రాణించింది. డిసెంబర్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ రూ.392.07 కోట్ల నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.278.26 కోట్ల లాభంతో పోలిస్తే 41 శాతం వృద్ధిని సాధించింది.

చెప్పుకోదగ్గ గొప్పలేవీ ఉండవ్

- **ఓట్-ఆన్ అకౌంట్ బడ్జెట్‌పై అంచనాలు**

న్యూఢిల్లీ, జనవరి 26: వచ్చే మధ్యంతర బడ్జెట్లో చెప్పుకోదగ్గ వరాలుగానీ, సంస్కరణలుగానీ, విధాన మార్పులుగానీ ఉండకపోవచ్చన్న అంచనాలు విశ్లేషకుల్లో నెలకొన్నాయి. ఏప్రిల్-మే నెలల్లో జరగబోయే లోక్‌సభ ఎన్నికల తర్వాత కొత్త ప్రభుత్వం ఏర్పడేలోగా కేంద్రం అవసరమైన సొమ్మును వ్యయపర్చడం కోసమే సాధారణ ఓట్-ఆన్ అకౌంట్ బడ్జెట్‌గానే అది ఉంటుందని భావిస్తున్నారు. ఈ అంచనాలకు అనుగుణంగానే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ ఇటీవల ఒక సదస్సులో మాట్లాడుతూ.. మధ్యంతర బడ్జెట్లో 'అద్భుతమైన ప్రకటనలు' ఏవీ ఉండబోవని, సాధారణ ఎన్నికలకు ముందు అది ఒక ఓట్-ఆన్ అకౌంట్ మాత్రమేనని అన్నారు. ఈ ఓట్-ఆన్ అకౌంట్‌ను పార్లమెంటు ఆమోదించిన మీదట ఏప్రిల్-జూలై నెలలకు ప్రభుత్వ వ్యయాలకు అవసరమైన సొమ్మును కన్సాలిడేటెడ్ ఫండ్ ఆఫ్ ఇండియా నుంచి ప్రభుత్వం విత్‌డ్రా చేసుకోగలుగుతుంది. జూన్ నెలకు అటుఇటుగా ఏర్పడబోయే కొత్త ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి పూర్తి బడ్జెట్‌ను జూలైలో సమర్పిస్తుందని అంచనా. వాస్తవానికి మధ్యంతర బడ్జెట్లలో ప్రధాన విధాన ప్రకటనలేవీ ఉండనప్పటికీ, ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సత్వర సమస్యలేవైనా ఉంటే ప్రభుత్వం తగిన చర్యల్ని తీసుకునే అవకాశం ఉంటుంది.

గ్రామీణ రంగానికి ఊతం

2023-24లో వ్యవసాయ రంగం వృద్ధి 4 శాతం నుంచి 1.8 శాతానికి పడిపోతుందన్న అంచనాలు నెలకొన్నందున, గ్రామీణ రంగానికి ఊతమిచ్చే కొన్ని చర్యల్ని ఆర్థిక మంత్రి ప్రకటించవచ్చని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



తమ ప్రభుత్వ విధానాలు యువత, మహిళలు,రైతులు, పేదల సంక్షేమానికి అనుగుణంగా ఉంటాయంటూ నిర్మలా సీతారామన్ మరో సమావేశంలో చేసిన ప్రకటన మధ్యంతర బడ్జెట్ దృష్టితో చేసిందికాదని, తమ ప్రాధాన్యతలను వివరించడమే ఇందులో ఉద్దేశ్యమని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ ఓట్ ఆన్ అకౌంట్‌లో దీర్ఘకాలిక ఆర్థిక సంస్కరణల్ని ప్రవేశపెట్టే అవకాశం లేదని యాండర్సన్ ఇండియా చైర్మన్ రాకేశ్ నాంగియా చెప్పారు. అయితే 2019-20 బడ్జెట్లో పీయూష్ కొన్ని టాక్స్ రిబేట్లు, స్టాండర్డ్ డిడెక్షన్ రాయితీలు ప్రకటించి, పన్నుల వ్యవస్థను యథాతథంగా ఉంచారు. ఎన్నికలయ్యేంతవరకూ ప్రధాన విధాన ప్రకటనల్ని వాయిదా వేస్తారని నాంగియా అన్నారు.

మొరార్జీ రికార్డుకు సీతారామన్ చేరువ

వరుసగా ఆరు బడ్జెట్లు ప్రవేశపెట్టి మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ సృష్టించిన రికార్డును ప్రస్తుత కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమం చేయనున్నారు. తొలి పూర్తికాలపు మహిళా ఆర్థిక మంత్రి అయిన సీతారామన్ 2019 జూలై నుంచి ఐదు పూర్తి స్థాయి బడ్జెట్లను ప్రవేశపెట్టగా, ఈ ఫిబ్రవరి 1న 2024-25 సంవత్సరానికి మధ్యంతర బడ్జెట్‌ను లోక్‌సభకు సమర్పిస్తారు. దీంతో మన్మోహన్ సింగ్, అరుణ్ జైట్లీ, చిదంబరం, యశ్వంత్ సిన్హాల రికార్డుల్ని అధిగమిస్తారు. వీరంతా ఐదేసి బడ్జెట్లను ప్రవేశపెట్టారు. మొరార్జీ దేశాయ్ ఆర్థిక మంత్రిగా కొనసాగిన 1959-1964 మధ్యకాలంలో ఐదు పూర్తి వార్షిక బడ్జెట్లను, ఒక మధ్యంతర బడ్జెట్‌ను సమర్పించారు. మధ్యలో బ్రేక్‌లు వచ్చినప్పటికీ, ఆయన మొత్తం మీద 10 బడ్జెట్లు ప్రవేశపెట్టి నెలకొల్పిన రికార్డు ఇంకా పదిలంగా ఉంది. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అరుణ్ జైట్లీ 2014-15 నుంచి 2018-19 వరకూ వరుసగా ఐదు బడ్జెట్లు ఇచ్చారు. అటుతర్వాత జైట్లీ అనారోగ్యం కారణంగా 2019-20 ఫిబ్రవరి 1న కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టారు.

SBI card

ఎస్బీఐ కార్డ్ లాభం 549 కోట్లు

న్యూఢిల్లీ, జనవరి 26: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో రూ.549 కోట్ల నికర లాభాన్ని గడించింది ఎస్బీఐ కార్డ్స్ అండ్ పేమెంట్ సర్వీసెస్ లిమిటెడ్. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.509 కోట్ల లాభంతో పోలిస్తే 8 శాతం వృద్ధిని నమోదు చేసుకున్నది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.3,656 కోట్ల నుంచి రూ.4,742 కోట్లకు ఎగబాకినట్లు బీఎస్ఈకి సమాచారం అందించింది. నిర్వహణ ఖర్చులు కూడా 23 శాతం అధికమై రూ.2,426 కోట్లకు చేరుకున్నాయి. కంపెనీ స్థూల నిరర్థక ఆస్తుల విలువ 2.22 శాతం నుంచి 2.64 శాతానికి చేరుకోగా, నికర ఎన్‌పీఏ 0.80 శాతం నుంచి 0.96 శాతానికి చేరుకున్నట్లు వెల్లడించింది. మొండి బకాయిలు రూ. 533 కోట్ల నుంచి రూ.883 కోట్లకు చేరుకున్నాయి. అలాగే క్యాపిటల్ అడెక్వసీ రేషియో 18.4 శాతం నుంచి 23.1 శాతానికి చేరుకున్నట్లు పేర్కొంది.

పడిపోయిన విదేశీ నిల్వాలు

2.79 బిలియన్ డాలర్లు డౌన్

ముంబై, జనవరి 26: వరుసగా పెరుగుతూ వచ్చిన విదేశీ మారకం నిల్వాలు భారీగా పడిపోయాయి. విదేశీ కరెన్సీ రూపంలో ఉన్న ఆస్తుల విలువ అంతకంతకు పడిపోవడంతో గత వారాంతానికి గాను ఫారెక్స్ రిజర్వులు 2.79 బిలియన్ డాలర్లు తరిగిపోయాయని రిజర్వు బ్యాంక్ తాజాగా వెల్లడించింది. దీంతో ప్రస్తుతం ఆర్బీఐ వద్ద విదేశీ నిల్వాలు 616.14 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. వీటిలో విదేశీ కరెన్సీలు తీవ్ర ఒడిదుడుకులకు లోనుకావడంతో ఈ రూపంలో ఉన్న ఆస్తుల విలువ 2.6 బిలియన్ డాలర్లు తగ్గి 545.8 బిలియన్ డాలర్లకు చేరుకున్నట్లు తెలిపింది. యూరో, పౌండ్, యెన్ కరెన్సీలు తీవ్ర ఒడిదుడుకులకు లోనుకావడం దేశీయ మారకం నిల్వలపై ప్రతికూల ప్రభావం చూపాయని పేర్కొంది. అలాగే పసిడి రిజర్వులు కూడా 34 బిలియన్ డాలర్లు తగ్గి 47.2 బిలియన్ డాలర్లకు పరిమితమైనట్లు వెల్లడించింది. అలాగే ఎస్‌డీఆర్ఎస్ 476 మిలియన్ డాలర్లు తగ్గి 18.2 బిలియన్ డాలర్లకు, అలాగే ఐఎంఎఫ్ వద్ద ఉన్న నిల్వాలు కూడా 18 మిలియన్ డాలర్లు తగ్గి 4.85 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని పేర్కొంది. ఈ నెల 12తో ముగిసిన వారంలో రిజర్వులు 1.6 బిలియన్ డాలర్లు పెరిగిన విషయం తెలిసిందే. విదేశీ ఎక్స్చేంజ్ మార్కెట్లో జరుగుతున్న